నేడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచారం

ఆత్మకూరు/దామెర, నవంబర్13 :ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో సాయంత్రం 6 గంటలకు, కొత్తగట్టులో 7గంటలకు, మల్కపేటలో 8గంటలకు ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కాగా, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు దామెర మండలంలోని సీతారాంపురం, దుర్గంపేట, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు వేర్వేరుగా కోరారు.

సర్పంచ్ సతీమణిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బాధితురాలికి ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నడికూడ, నవంబర్ 13 : మండలంలోని నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు సతీమణి ఊర నిర్మల అనారోగ్యంతో హనుమకొండలోని దవాఖానలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించాలని వైద్యులు తెలపడంతో వెంటనే యశోద దవాఖాన వైద్యులతో మాట్లాడి అక్కడికి పంపించారు. ఎమ్మెల్యే వెంట కొక్కిరాల మురళి, ఊర శ్రీనివాసరావు, సుజిత్ రావు, పున్నం ఉన్నారు.

కాళోజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాళోజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

పరకాల, నవంబర్ 13 : ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను అన్నారు. కాళోజీ వర్ధంతి పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోదా రామకృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, నాయకులు ఒంటేరు సారయ్య, చందుపట్ల రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, పంచగిరి శ్రీనివాస్, బొట్ల నరేశ్, మొలుగూరి శ్రీనివాస్, దుప్పటి సుజయ్ రాణా, బండి రమేశ్, పోచనపల్లి నాగరాజు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న వికాస తరంగణి బాధ్యులు

చిన జీయర్ స్వామి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, నవంబర్ 13 : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో వికాసతరంగణి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చిన జీయర్ స్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు ఆరుట్ల మాధవ మూర్తి ప్రత్యేక పూజలు చేశారు. సంస్థ అధ్యక్షుడు టింగిళికార్ సత్యనారాయణ, ఐఅండ్ పీఆర్ కోఆర్డినేటర్ పోలు రాజేశ్‌కుమార్, కోశాధికారి నాగబండి శివప్రసాద్, పరికిరాల వాసు, మునుకుంట్ల సతీశ్, పాపని రవీందర్ పాల్గొన్నారు.

దామెర : కోగిల్వాయి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గీసుగొండ : దస్రుతండా గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంగెం : గవిచర్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

- చల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి
- కారు గుర్తుకే ఓటు వేయాలి
- గ్రామాల్లో పార్టీ శ్రేణుల విజ్ఞప్తి

దామెర, నవంబర్ 13 : పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. సోమవారం పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. మండలంలోని కోగిల్వాయిలో సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ కాగితాల శంకర్, బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపీటీసీ సంగనబోయిన మానికాకిరణ్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, ఉప సర్పంచ్ గోల్కొండ సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల సంపత్, మాజీ సర్పంచ్ బాబు, జెల్ల అశోక్‌బాబు, జంగిలి రమేశ్, సంగనబోయిన వేణు, గడ్డం శ్రీనివాస్, పున్నం నాగరాజు, వేల్పుల ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే, దామెరలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, ఆలేటి లింగయ్య, దామెరుప్పుల శంకర్, బత్తిని పెద్దరాజు, మేరుగు సంపత్ పాల్గొన్నారు. ఊరుగొండ, పులుకూర్తిలో గ్రామ పార్టీల అధ్యక్షులు కునాటి సునీల్‌రెడ్డి, ఎడ్ల గోపాల్ ఆధ్వర్యంలో కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఓగ్లాపురంలో గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతిపల్లి సరోజ నారెడ్డి, కిన్నెర రమేశ్, అఖిల్‌పాష, నూనె కిషన్ పాల్గొన్నారు.

ఖిలావరంగల్ : దూపకుంటలో ప్రచారం చేస్తున్న చింతం సదానందం

దూపకుంటలో..

ఖిలావరంగల్ : చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రేటర్ 17వ డివిజన్‌లోని దూపకుంట గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చింతం సదానందం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 68 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేళ్లలో జరిగిందని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమార్, రఫీక్, నాగరాజు, శ్రీనివాస్, స్వామి, శివకృష్ణ పాల్గొన్నారు.

దస్రుతండాలో..

గీసుగొండ : మండలంలోని దస్రుతండాలో చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఇన్‌చార్జి రడం భరత్ మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు మరో 20 రోజుల పాటు సైనికుల్లా పని చేయాలని కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. దస్రుతండా గ్రామంలో పంద శాతం ఓట్లు బీఆర్ఎస్ పార్టీకే వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపి, నాయకులు వీరన్న, భద్రు, లెనిన్ గౌడ్, భిక్షపతి, నర్సింహ పాల్గొన్నారు.

సంగెం మండలంలో..

సంగెం : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గవిచర్ల, సంగెం, రాంచంద్రాపురం గ్రామాల్లో తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధిని చూసి ప్రజలు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు కందకట్ల నరహరి, సర్పంచ్‌లు దొనికెల రమాశ్రీనివాస్, గుండేటి బాబు, బోంపెల్లి జయశ్రీ, ఉపసర్పంచ్ చెన్నూరి యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పె నాగార్జున శర్మ, పత్తిపాక రమేశ్, ఎంపీటీసీ మల్లయ్య, కోడూరి సదయ్య, మునుకుంట్ల మోహన్, పులి వీరస్వామి, ఉండీల శంకర్, నల్లతీగల రవి, మల్లయ్య, సునీత్, దిలీప్, రాజు, సంపత్, మహేందర్, రామస్వామి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పరకాల, నవంబర్ 13 : పరకాల పట్టణ కేంద్రంలో ఈ నెల 17న జరుగనున్న సీఎం కేసీఆర్ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేసేలా ముఖ్య నాయకులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో సభా స్థలాన్ని పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 17న సీఎం కేసీఆర్ సభ ఉంటుందన్నారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో దళితబంధు కమిటీ పట్టణ కన్వీనర్ సోదా రామకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలిని చదును చేస్తున్న ట్రాక్టర్లు, (ఇన్‌సెట్‌లో) ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి తదితరులు

నేడు గొర్రెకుంటలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

గీసుగొండ, నవంబర్ 13 : గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంట విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ మధుకర్ తెలిపారు. విద్యుత్ సమస్యలతో పాటు టాన్స్‌ఫార్మర్లు, మీటర్ సమస్యలు, బిల్లులో వచ్చే హెచ్చుతగ్గులపై సదస్సులో చర్చిస్తారని పేర్కొన్నారు. వినియోగదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

పోలంపల్లికి గురు స్పందన అవార్డు

నడికూడ, నవంబర్ 13 : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పోలంపల్లి విజేందర్‌కు ఖమ్మంలో ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గురు స్పందన అవార్డు లభించింది. ఈ అవార్డును ఫౌండేషన్ చైర్మన్ సామ్యూల్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా విజేందర్‌కు ఎంఈవో రమాదేవి, కాంప్లెక్స్ హెచ్ఎం వేణుగోపాలస్వామి, హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు, సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ నందికొండ సుగుణ, అంగన్‌వాడీ టీచర్లు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న పీ విజేందర్